News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :354 | ఖమ్మం | గురువారం ఫిబ్రవరి 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

గొంగడి త్రిషకు సీఎం రేవంత్ సన్మానం..రూ.కోటి నజరానా

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మహిళా క్రికెటర్ గొంగడి త్రిష
- ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిష
- త్రిషకు రూ.1 కోటి నజరానా ప్రకటించిన రేవంత్ రెడ్డి
- మరో ముగ్గురికి రూ.10 లక్షల చొప్పున ప్రకటించిన ముఖ్యమంత్రి

అండర్ -19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన గొంగడి త్రిషను సీఎం రేవం త్ రెడ్డి అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జి ల్లాకు చెందిన గొంగడి త్రిష ఫిబ్రవరి 5న కుటుంబ సభ్యులతో కలిసి జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ ను కలిశారు . ఈ సందర్భంగాఅండర్ 19 టీ20 వరల్డ్ కప్ లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచిన త్రిషను సన్మానించారు రేవంత్.

వివరాలు 2లో..

చర్చకు రెడీ

చార్మినార్‌కు రమ్మంటరా ? బల్కంపేట ఎల్లమ్మ గుడి దగ్గరికా?

బీఆర్ఎస్ నాయకులకు మంత్రి పొన్నం సవాల్



పదేండ్లు అధికారంలో ఉండి బీసీలకు ఏం చేయలేదని వ్యాఖ్య

బీసీ సంఘాలు వస్తే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తం

సర్వే చేస్తున్నప్పుడు ఒక్క సంఘమూ రాలేదన్న మంత్రి

శాస్త్రీయంగా కులగణన చేశామని వెల్లడి

వివరాలు 2లో..

బీఆర్ఎస్ హయాంలో బీసీలకు ఏం న్యాయం చేశారో చెప్పేందుకు చార్మినార్ కు రావాలని పొన్నం ప్రభాకర్ సవాలు విసిరారు. లేదా బల్కంపేట ఎల్లమ్మ గుడి దగ్గర చర్చకు వస్తారో చెప్పాలని సవాలు విసిరారు. ఇవాళ గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభు త్వం నిర్వహించిన కులగణన సర్వే పై మీకు విమర్శలు చేసే హక్కు బీఆర్ఎస్కు ఎక్కడ ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో తొలిసారి సర్వే చేసిన వారిపై విమర్శలు చేస్తారా అని మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కుల గణన ఫ్లాప్ చేయాలని కుట్ర చేశారని ఆరో పించారు. బీఆర్ఎస్ పార్టీలో మూడు కీలక పదవులు ఒకరికే ఉంటే అడిగే దమ్ముందా? కుల గణనలో పాల్గొనని వారికి ఏం నైతికత ఉందని అడుగుతున్నారని దుయ్యబట్టారు. కుల గణనలో ఏం పోరపాటు జరిగిందో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలపై చిత్తశుద్ధి చాటుకుంది. బలహీన

జగన్ పాలనతో ఏపీ 20 ఏళ్లు వెనక్కి

మంత్రి నిమ్మల రామానాయుడు

జగన్ పాలనతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. అపఖ్యాతిలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఆయన్ను చూసి పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఎమ్మెల్సీ ఎన్నికలపై

వివరాలు 2లో..

మద్యం కుంభకోణం పై సిట్.. ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..

వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.. ఈ కేసు దర్యాప్తు వేగవంతం చేసేందుకు సిట్ ఏర్పాటు చేసింది ప్రభుత్వం. విజయవాడ సీపీ రాజశేఖర్ బాబును అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. సిట్ సభ్యులుగా ఎస్పీ సుబ్బారాయుడు, అడిషనల్ ఎస్పీ కొల్లి శ్రీనివాస్, శ్రీహరిబాబు,

వివరాలు 2లో..

ఢిల్లీ పీఠం బీజేపీదే.. ఎగ్జిట్ పోల్ సర్వేలు

- బీజేపీకి 'జై' కొట్టిన ఢిల్లీ ఓటర్లు.. కేజ్రీవాల్ కు పరాభవం... ఎగ్జిట్ పోల్స్!
- ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందంటున్న ఎగ్జిట్ పోల్స్
- బీజేపీకి 51 నుంచి 60 సీట్లు రావచ్చని పీపుల్స్ పల్స్ అంచనా

హైదరాబాద్ :ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిం ది. ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి.. ఎంత శాతం ఓటింగ్ వస్తుంది అని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు తమ అంచనాలను విడుదల చేశాయి.ఎక్కువ శాతం ఢిల్లీ ప్రజలు బీజేపీకి ఓట్లు వేశారని, ఎక్కువ సీట్లు బీజేపీ గెలుచుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి.

వివరాలు 2లో..

జగనన్న 2.0 వేరుగా ఉంటుంది.. కార్యకర్తల కోసమే

- కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వాళ్లని వదిలిపెట్టేది లేదన్న జగన్
- ఎవరికి ఏ కష్టం వచ్చినా తనను గుర్తుకుతెచ్చుకోవాలని సూచన
- చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని లేపడమేనని ఎప్పుడో చెప్పానన్న జగన్
- ప్రజలను చంద్రబాబు మోసం చేశారని విమర్శ
- టీడీపీ నేతలకు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని వ్యాఖ్య

వివరాలు 2లో..

"జగన్ కార్యకర్తలను పట్టించుకోలేదు".. 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవం తర్వాత సామాన్యుల నుండి పార్టీ నేతల వరకు వ్యక్తం చేసిన అభిప్రాయం ఇది.. సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన జగన్ పార్టీ క్యాడర్ ను పట్టించుకోలేదు కాబట్టే ఈ రేంజ్ లో ఓటమి చవిచూశాడని పలువురు పార్టీ నేతలు బహిరంగంగానే అన్నారు. ఆలస్యంగా అయినా ఈ మాటలు జగన్ దాకా చేరినట్లున్నాయి..

ఈ నెల 10న కొడంగల్‌లో బీఆర్ఎస్ రైతు నిరసన దీక్ష..

- కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో రైతు నిరసన దీక్ష
- రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దీక్ష
- రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ బూటకమని ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శ

వివరాలు 2లో..

17 లక్షల మంది ఖాతాల్లో రైతుభరోసా జమ

- ఎకరం వరకు నిధులు
- సీఎం ఆదేశాలతో విడుదల
- నిర్ణీత కాలవ్యవధిలో అందరికీ చెల్లిస్తాం: మంత్రి తుమ్మల

వివరాలు 2లో..

తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు

- కుల గణనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యల నేపథ్యంలో నోటీసులు
- కుల గణన శాస్త్రీయ పద్ధతిలో జరిగిందన్న మహేశ్ కుమార్ గౌడ్
- పార్టీలో ఎవరు గీత దాటినా క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్న టీపీసీసీ చీఫ్

వివరాలు 2లో..

పవన్ కల్యాణ్ కు అస్వస్థత

- వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న పవన్
- స్పాండిలైటిస్ కూడా బాధపెడుతోందని తెలిపిన డిప్యూటీ సీఎం కార్యాలయం
- కేబినెట్ మీటింగ్ కు హాజరుకాకపోయే అవకాశం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థతకు గుర య్యారు. ఆయన వైరల్ ఫీవర్ తో బాధపడు తున్నారని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు ప్రకటించారు. వైరల్ ఫీవర్ తో పాటు స్పాండిలైటిస్ కూడా ఆయనను బాధపెడుతోందని వెల్లడించారు.

వివరాలు 2లో..

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నేడు సీఎం భేటీ

- అనంతరం ఉమ్మడి జిల్లాల వారీగా కూడా సమావేశాలు
- తాజా పరిణామాల నేపథ్యంలో సంతరించుకున్న ప్రాధాన్యం

హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ గురువారం ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ,

వివరాలు 2లో..

17 లక్షల మంది ఖాతాల్లో రైతుభరోసా జమ

రైతుభరోసా పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు బుధవారం నిధులు విడుదలయ్యాయి. 17.03 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గణతంత్ర దినోత్సవం రోజున పథకం ప్రారంభం కాగా మొదటి విడత కింద జనవరి 27న నిధులు జమ అయ్యాయి. రెండో విడత కింద రాష్ట్రవ్యాప్తంగా ఎకరం వరకు సాగు భూములకు నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఆదేశించారు. దీంతో ఆయా రైతుల ఖాతాల్లో వ్యవసాయ అధికారులు నిధులు జమ చేశారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 1.55 లక్షల మందికి, ఆ తర్వాత సిద్దిపేటలో 1.20 లక్షల మందికి, మెదక్‌లో 1.15 లక్షల మందికి, సంగారెడ్డిలో 1.15 లక్షల మందికి, కామారెడ్డిలో 1.09 లక్షల మందికి, ఖమ్మంలో 1.04 లక్షల మందికి జమ అయ్యాయి.

ఇప్పటివరకు 21,45,330 మంది ఖాతాల్లో రూ.1,126.54 కోట్లు: మంత్రి తుమ్మల

రైతుభరోసా పథకాన్ని ప్రారంభించిన అనంతరం జనవరి 27 నుంచి బుధవారం వరకు మొత్తం 21,45,330 మంది రైతుల ఖాతాల్లో రూ.1,126.54 కోట్లు జమ చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకిచ్చిన మాట ప్రకారం రైతుభరోసా నిధులను నిర్ణీత కాలవ్యవధిలో అందరికీ చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, మిగిలిన నిధులను త్వరలోనే విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రైతుబంధుకు రూ.7,625 కోట్లు, రుణమాఫీకి రూ.20,616.89 కోట్లు, రైతు బీమాకు రూ.3,000 కోట్ల చొప్పున విడుదల చేసినట్లు వివరించారు. రూ.406 కోట్లతో సోయాబీన్, పెసర, కంది కొనుగోళ్లు రూ.406.24 కోట్లతో సోయాబీన్, పెసర, కంది పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని తుమ్మల తెలిపారు. వరి ధాన్యాన్ని యాసంగిలో రూ.10,547 కోట్లతో 48.06 లక్షల టన్నులు, వానాకాలంలో రూ.12,178.97 కోట్లతో 52.51 లక్షల టన్నులు కొనుగోలు చేశామని వివరించారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ కింద రూ.1,154 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఈ యాసంగికి కూడా సన్నాలకు బోనస్ చెల్లింపు కొనసాగిస్తామని తెలిపారు.

పత్తి సేకరణకు మరింత గడువు ఇవ్వాలి

తెలంగాణలో పత్తి పంటను పూర్తిగా సేకరించడానికి మరింత గడువు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి కోరారు. ఈ మేరకు బుధవారం లేఖ రాశారు. పసుపు, మిరప పంటలకు మద్దతు ధర నిర్ణయించడానికి చొరవ తీసుకోవాలని విన్నవించారు.

తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు

కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ బుధవారం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. కుల గణన సర్వేను తప్పుబడుతూ అభ్యంతరకరమైన భాషతో విమర్శలు చేయడం, కుల గణన ఫారంను దగ్ధం చేయడంపై వివరణ ఇవ్వాలంటూ ఈ నోటీసుల్లో పేర్కొంది.

కుల గణన శాస్త్రీయ పద్ధతిలో జరిగింది: మహేశ్ కుమార్ గౌడ్

కుల గణన శాస్త్రీయ పద్ధతిలోనే జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 56 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆయన తెలిపారు. బీసీ సంఘాలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బీసీ సంఘాల నేతలు రాజకీయ నాయకుల ట్రాప్‌లో పడవద్దని విజ్ఞప్తి చేశారు.

పార్టీలో ఎవరైనా సరే గీత దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మా పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అయినా, ఎంపీ అయినా గీత దాటితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. క్రమశిక్షణ తప్పితే ఏం చేయాలో కమిటీ చూసుకుంటుందని ఆయన అన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీ సమావేశం ఉందని, అందులో అన్ని అంశాలు మాట్లాడుతామన్నారు.కుల గణన, ఎస్సీ వర్గీకరణతో బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం చొరవతో

ఈ రెండు సాధ్యమయ్యాయన్నారు. స్వాతంత్రానంతరం బీసీ కుల గణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీహార్ వంటి రాష్ట్రాలు కుల గణన చేపట్టినా కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. కుల గణనపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికి బదులు సూచనలు, సలహాలు ఇస్తే బాగుంటుందన్నారు.

ఈ నెల 10న కొడంగల్‌లో బీఆర్ఎస్ రైతు నిరసన దీక్ష..

కొడంగల్ నియోజక వర్గంలోని కోస్గిలో ఈ నెల 10వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష జరగనుంది. ఈ రైతు నిరసన దీక్షలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పాల్గొననున్నారు.

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఈ దీక్షను నిర్వహించనుంది.

రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ బూటకం: కేటీఆర్

బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలను ప్రచారం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ చెప్పిన బీసీ డిక్లరేషన్ వందశాతం అబద్ధమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల హామీలు, గ్యారెంటీలు, డిక్లరేషన్లన్నీ బూటకమని ఎద్దేవా చేశారు. ఆయన తన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకుంటే మంచిదని అన్నారు.

నిన్నటి అసెంబ్లీ సమావేశం ద్వారా తెలంగాణ ప్రజలకు రెండు విషయాలు అర్థమయ్యాయని కేటీఆర్ అన్నారు. ఏడాదికి పైగా పాలన చేస్తున్న ప్రభుత్వానికి ఏ అంశం పైనా స్పష్టత లేదని, బీసీ డిక్లరేషన్ పేరుతో అబద్ధాలు చెప్పిందని తేలిపోయిందని ఆయన అన్నారు.

అసెంబ్లీలో సమర్పించిన డేటాపై ప్రభుత్వానికి ఏమాత్రం స్పష్టత లేదని విమర్శించారు.

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని నిన్నటితో తేలిపోయిందని ఆయన అన్నారు. రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నిస్సిగ్గుగా యూ టర్న్ తీసుకుందని విమర్శించారు. కేంద్రంపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలన్నీ బూటకమేనని తేలిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నేడు సీఎం భేటీ

- మొదటి పేజి తరువాయి

కులగణన సర్వే, బడ్జెట్- ఈ 4 అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు. రాజకీయాంశాలు కూడా చర్చకు రానున్నట్లు తెలిసింది. ఈ భేటీకి కొనసాగింపుగా రెండు మూడు జిల్లాల వారీగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమవుతారు. ఒకపక్క ఎస్సీ వర్గీకరణ అమలుకు సర్కారు శ్రీకారం చుట్టింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామంది. మరోపక్క తాము కోరిన పనులు కాలేదంటూ కొందరు పార్టీ ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశం ఏర్పాటు చేసుకొన్నారని వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం నెలకొంది. డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొనే అవకాశముది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఉదయం సమావేశాలు ప్రారంభమవుతాయి. ముందుగా పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్, దీపా దాస్‌మున్షీ సమావేశమవుతారు. తర్వాత ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్యేలతోబీ అనంతరం కరీంనగర్, వరంగల్‌బీ తదుపరి నల్గొండ, హైదరాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్యేలతో భేటీ ఉంటుంది. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో మాట్లాడే సమయంలో ఆ జిల్లాల్లోని మంత్రులు, ఇన్‌ఛార్జి మంత్రులు కూడా ఉండనున్నట్లు తెలిసింది. దీనివల్ల జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య, ఎమ్మెల్యేలు-జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మధ్య సమన్వయం పెరగడానికి దోహదపడుతుందని పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలిసింది. సంక్రాంతి తర్వాత ముఖ్యమంత్రి, మంత్రులతో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి, పీసీసీ అధ్యక్షుడు కూడా పాల్గొన్నారు. మంత్రుల వారీగా అందరి పనితీరును ప్రస్తావించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ఆరా తీశారు. వాటిపై తగిన ప్రచారం లేకపోవడం, కొందరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల పనితీరు, మంత్రుల వ్యవహారశైలి.. ఇలా అనేక అంశాలపై చర్చించారు. ఒకరిద్దరు మంత్రులపై అధిష్ఠానం గట్టిగానే మాట్లాడినట్లు ప్రచారంలో ఉంది. దీనికి కొనసాగింపుగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 1న మంత్రులందరితో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర బడ్జెట్, నిధుల వ్యయం, మార్చి వరకు ప్రాధాన్యాలపై మాట్లాడారు. ఎమ్మెల్యేల వ్యవహార శైలిబీ శాసనసభ్యులు, మంత్రుల మధ్య సమన్వయంబీ ప్రభుత్వ పథకాల అమలు, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం.. ఇలా వివిధ అంశాలపై విపులంగా చర్చించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రులంతా కూర్చొని అంత సమయం చర్చించుకోవడం అదే మొదటిసారి. అంతకు ముందు రోజే జడ్చర్ల ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు కొందరు పార్టీ శాసనసభ్యులు హైదరాబాద్‌లోని ఓ స్టార్ హోటల్‌లో కలిసి పలు అంశాల గురించి చర్చించుకొన్నట్లు వెలుగులోకి వచ్చింది. తనను కూడా పిలిచారని, వెళ్లలేదని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే వెల్లడించారు. మంత్రుల సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఒకవైపు కొందరు ఎమ్మెల్యేల ప్రవర్తన వల్ల వ్యతిరేకత అధికమవుతోందని, నియోజకవర్గాల్లో క్యాడర్‌తో దూరం పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు కొందరు ఎమ్మెల్యేలు తాము చెప్పిన పనులు కావడం లేదంటూ సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగే సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.

జగనన్న 2.0 వేరుగా ఉంటుంది.. కార్యకర్తల కోసమే

- మొదటి పేజి తరువాయి

ప్రజలు.. ప్రజలు అంటూ జపం చేసిన జగన్, ఇప్పుడు కార్యకర్తలే తన ప్రయారిటీ అని తేల్చి చెప్పేశాడు. బుధవారం (ఫిబ్రవరి 5, 2025) విజయవాడలో నిర్వహించిన కార్పొరేటర్ల సమావేశంలో ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత జగన్. వైసీపీ బతుకుందని.. రాష్ట్రాన్ని మరో 30ఏళ్ళు ఏలుతుందని అన్నారు జగన్. ఈసారి జగన్ 2.0 వేరుగా ఉంటుందని.. కార్యకర్త కోసమే పనిచేస్తానని అన్నారు. ఎవ్వరు కూడా వైసీపీ వైసీపీ కార్యకర్తల వెంట్రుక కూడా పీకలేరని సంచలన వ్యాఖ్యలు చేశారు జగన్. జగన్ 1.0లో కార్యకర్తలకు గొప్పగా చేసిందేమీ లేదని..ప్రతి విషయంలో ప్రజల కోసమే సమయం కేటాయించానని.. ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చానని అన్నారు జగన్.జగన్ 2.0లో కార్యకర్తల కష్టాలేంటో చూశానని.. చంద్రబాబు కార్యాకర్తలను

పెడుతున్న ఇబ్బందులు చూశానని అన్నారు. కార్యకర్తలకు ఏం కావాలో తెలుసుకున్నానని.. ఇక కార్యకర్తల కోసమే జగన్ గట్టిగా నిలబడతాడని అన్నారు. జగన్ మాటలు వైసీపీ క్యాడర్ లో నూతన ఉత్సాహాన్ని నింపాయనే చెప్పాలి. ఇటీవల విజయసాయిరెడ్డి రాజీనామాతో కాస్త ఢీలా పడ్డ వైసీపీ కార్యకర్తల్లో జగన్ స్పీచ్ ధైర్యాన్ని నింపింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.త్వరలోనే జిల్లాల పర్యటన ఉన్న క్రమంలో తాజాగా జగన్ చేసిన వ్యాఖ్యలు వైసీపీ క్యాడర్ కి బలం చేకూర్చాయనే చెప్పాలి.

చర్చకు రెడీ

- మొదటి పేజి తరువాయి

వర్గాలకు ఒక రోడ్ మ్యాప్ తయారైంది. ఆధారాలు లేకుండా అనుమానాలు రేపే కుట్రదారుల ట్రాప్ లో బీసీలు పడవద్దని సూచించారు. ఏవైనా పొరపాట్లు జరిగితే వాటిని బాధ్యతగా సరిచేస్తామన్నారు. పదేం ర్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు ఏం చేశారో చర్చించడానికి రెడీ అని పొన్నం అన్నారు. చర్చకు అసెంబ్లీకి రమ్మంటారా? చార్మినార్ కి రమ్మంటారా? బల్కం పేట ఎల్లమ్మ గుడి దగ్గర చర్చ చేద్దామా? అని సవాల్ విసిరారు. బీసీ సంఘాల సందేహా లను నివృత్తి చేసేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని చెప్పారు. సర్వే చేసే టప్పులు ఒక్క సంఘం కూడా రాలేదని అన్నారు.

గొంగడి త్రిషకు సీఎం రేవంత్ సన్మానం..రూ.కోటి నజరానా

- మొదటి పేజి తరువాయి

అంతేగాకుండా గొంగడి త్రిషకు ప్రోత్సాహకంగా కోటి రూపాయల నజరానా ప్రకటించారు రేవంత్. భవిష్యత్తులో టీమిండియాలో మరింతగా రాణించాలని కోరారు.త్రిషకు కోటి రూపాయలతో పాటు టీం సభ్యురాలు, తెలంగాణకు చెందిన ధృతి కేసరికి 10 లక్షల రూపాయలు, టీం హెడ్ కోచ్ నౌషీన్ అల్ ఖదీర్ కు , ట్రైనర్ షాలినికి 10 లక్షల చొప్పున నజరానా ప్రకటించారు. అండర్ 19 టీ20 టోర్నమెంట్ లో మొత్తం ఏడు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీతో 309 రన్స్ చేసి.. ఏడు వికెట్లు పడగొట్టిన త్రిష పెర్ఫామెన్స్ ఈ టోర్నీకే ప్రత్యేకంగా నిలిచిన సంగతి తెలిసిందే..

ఢిల్లీ పీఠం బీజేపీదే.. ఎగ్జిట్ పోల్ సర్వేలు

- మొదటి పేజి తరువాయి

పీపుల్స్ పల్స్: ఆప్: 10-19, భాజపా: 51-60, కాంగ్రెస్ 0
మాట్రిజ్: ఆప్: 32-37, భాజపా: 35-40, కాంగ్రెస్ 0-1
పీపుల్స్ ఇన్‌సైట్: ఆప్: 25-29, భాజపా: 40-44, కాంగ్రెస్ 0-1
చాణక్య స్ట్రాటజిక్ : ఆప్: 25-28, భాజపా: 39-44, కాంగ్రెస్ 02 03
పి-మార్క్ : ఆప్ 21-31, బీజేపీ 39-49, కాంగ్రెస్ 0-1
జేవీసీ: ఆప్ 22-31, బీజేపీ 39-45, కాంగ్రెస్ 0-2
పోల్ డైరీ: ఆప్ 18-25, బీజేపీ 42-50, కాంగ్రెస్ 0-2

అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ నెల 12వ తేదీ వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని హైకోర్టు పేర్కొంది. హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఈరోజు మరోసారి పొడిగించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమో దైన ఫోన్‌ట్యాపింగ్ కేసును కొట్టివేయా లంటూ హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

మధ్యం కుంభకోణం పై సిట్.. ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..

- మొదటి పేజి తరువాయి

డిఎస్పీ పీ. శ్రీనివాస్, సీఐ కే. శివాజీ, సీహెచ్ నాగ శ్రీనివాస్ లను నియమించింది ప్రభుత్వం. జగన్ హయాంలో ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లో అవకతవకలు జరిగాయంటూ ఏపీ సీఐడీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్న క్రమంలో దర్యాప్తు వేగవంతం చేసేందుకు సిట్ ఏర్పాటు చేయాలని డీజీపీ పంపిన ప్రతిపాదనల మేరకు సిట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు సిట్ అధికారులు అడిగిన నివేదిక ఇవ్వాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. దీంతో పాటు ప్రతి 15రోజులకు దర్యాప్తు పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్ ను ఆదేశించింది ప్రభుత్వం.

జగన్ పాలనతో ఏపీ 20 ఏళ్లు వెనక్కి

- మొదటి పేజి తరువాయి

కూటమి నేతలతో మంత్రులు నిమ్మల, కందుల దుర్గేశ్ సమావేశం జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో నిమ్మల మాట్లాడారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపునకు కూటమి నేతలు సమష్టిగా కృషి చేయాలన్నారు. "జగన్ మళ్లీ అధికారంలోకి రారనే భరోసా కల్పిస్తేనే పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తామని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో చెత్త సీఎం అంటే ఆయనే. జగన్ పెండింగ్‌లో పెట్టిన రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన పోలవరం ప్రాజెక్టును గాడిలో పెట్టడంతో పాటు నిర్వాసితులను రూ.1000 కోట్ల పరిహారం అందించాం. రైతులకు జగన్ ఎగ్గొట్టిన రూ.1640 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది" అని రామానాయుడు అన్నారు.

పవన్ కల్యాణ్ కు అస్వస్థత

- మొదటి పేజి తరువాయి

వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటు న్నారని చెప్పారు. అస్వస్థత నేపథ్యంలో రేపు జరిగే కేబినెట్ భేటీకి హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది.

మరోవైపు పవన్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' చివరి షెడ్యూల్ ప్రారంభమయినట్టు తెలుస్తోంది. అయితే, అనారోగ్య కారణాల నేపథ్యంలో షూటింగ్ లో ఆయన పాల్గొనలేకపోవచ్చు.

మూగబోయిన గ్రంథాలయం స్టోర్ రూమ్ గా లైబ్రరీ రూమ్.

- సంవత్సరాలుగా తెరవని తలుపులు చదలు పడుతున్న పుస్తకాలు.
- గిరిజనులకు భారంగా మారిన పుస్తకాల కొనుగోలు.
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం..కలెక్టర్ జర చూడండి...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05,మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయం కొన్ని సంవత్సరాలుగా తలుపులు తెరుచుకోవడం లేదు. విద్యార్థులకు అందుబాటులో తెలుగు అకాడమీ పుస్తకాలు లభించకపోవడం దూరప్రాంతాల కు వెళ్లి విద్యార్థులు కొనుగోలు చేయలేకపోవడం షరా మామూలుగా మారింది. అందుబాటులో ఉన్న అర కొర విద్యార్థులకు అందించలేక పోవడం విచిత్రం. విద్యార్థుల భవిష్యత్తుపై ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మేధావులు. మరి ఎందుకు తలుపులు తెరుచుకోవడం లేదు ? దీనికి సమాధానం చెప్పవలసింది ఎవరు ? గిరిజన ప్రాంతంలో ఉన్నత విద్యాలయం గా కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు గ్రంధాలయం తెరవకపోతే భవిష్యత్తులో విద్యావకాశాల ను విద్యార్థులు కోల్పోయే అవకాశం ఉంది. డిగ్రీ ఫైనల్ ఇయర్ అయిపోయిన తర్వాత విద్యార్థులు బిఈడి మరియు పీజీల వంటి కోర్సుల కోసం తెలుగు అకాడమీ పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అటువంటి గ్రంథాలు మణుగూరు ప్రాంతంలో లభించకపోవడం అవి లభించే గ్రంథాలయం తెలుసుకోకపోవడం తో ఉన్నత విద్యా అవకాశాలను కోల్పోతున్నామని విద్యార్థులు ఎన్ని సందర్భాలలో అధ్యాపకుల దృష్టికి తీసుకువచ్చిన ఆ సమస్యకు పరిష్కారం లభించకపోగా బెదిరింపులు ఎదురవుతున్నాయి. అడ్మిషన్ల సమయంలో అద్భుతమైన లైబ్రరీ అందుబాటులో ఉందంటూ విద్యార్థులను చేర్చుకొని కనీసం విద్యార్థులకు అవసరమైన సెమిస్టర్ పుస్తకాలను సైతం అందించలేని స్థితిలో లైబ్రరీని నిర్వహణ చేయడం చాలా బాధాకరమైన విషయం. అనేక సందర్భాలలో ఉద్యోగ అవకాశాలకు ఉన్నత విద్యకు అవసరమైన అనేక గ్రంథాలు మా లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయంటూ గొప్పగా ప్రచారం చేసుకునే వారు దానిని నిర్వహణ చేయకపోవడం విచిత్రం. కనీసం 10 సంవత్సరాలు కూడా కానీ గ్రంథాలయంలో వందల సంఖ్యలో పుస్తకాలు చదలు పట్టాయి అంటే ఎంతటి నిర్లక్ష్యం ఇక్కడ కనిపిస్తుందో ఎవరిని అడక్కున్నా మనకే అర్థమవుతుంది. ఉన్నత విద్యారంగాన్ని పర్యవేక్షించే అధికారుల సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో లైబ్రరీని నిర్వహించ వలసిన వాళ్ళు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఎటువంటి పుస్తకాలు తీసుకోకుండా ఎటువంటి పుస్తకాలను లైబ్రరీ నుండి ఇష్యూ చేయకుండా అనేక సందర్భాలలో లైబ్రరీ లో నో డ్యూస్ సంతకం కావాలంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. విద్యాభ్యాసం పూర్తయిన విద్యార్థులకు సైతం కళాశాల లైబ్రరీ ఎక్కడుందో తెలియకపోవడం విచిత్ర కరమైన విషయం. ఇటువంటి సందర్భాలలో ఎవరిని సంప్రదిస్తే న్యాయం జరుగుతుందో తెలియదని విద్యార్థులు వాపోతున్నారు. గిరిజన విద్యార్థుల కోసం ఐటిడిఏ అందించిన పుస్తకాలు సైతం విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వారిని పుస్తకాలు కొనుగోలు చేయమని ఒత్తిడి చేయడం సాధారణ అంశంగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఐటీడీఏ పీవో గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలకు మరియు ఉన్నత ఉద్యోగ అవకాశాలకు అవసరమైన గ్రంథాలను అందించడానికి సిద్ధంగా ఉన్న సంప్రదించే నాధుడే లేకుండా పోయాడు. ఐటీడీఏ పీవో అనేక సందర్భాలలో విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రంథాలయాల ద్వారానే అనేక రకాల గ్రంథాలను సేకరించి వాటి యొక్క సారాంశం తో ఉన్నత అవకాశాలు పొందవచ్చని దానికి అవసరమైన ఎటువంటి సహాయ సహకారాలు అందించడం సిద్ధంగా ఉన్నామని ప్రకటిస్తున్నారు. అంతేకాకుండా మణుగూరు ప్రాంతంలో ఒక గ్రంథాలయం విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఏర్పాటు చేసినప్పటికీ అది డిగ్రీ కళాశాల విద్యార్థులకు చాలా దూరా భారంగా ఉండటంతో కళాశాల లైబ్రరీ మీదనే ఆధారపడటం జరిగింది. అటువంటి లైబ్రరీ కొన్ని సంవత్సరాలుగా తెరుచుకోక పోవడంతో కొన్న పుస్తకాలు చదలు బట్టడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఎక్కడికి వెళ్లినా గిరిజన విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ఐటీడీఏ పిఓ జిల్లా కలెక్టర్ దృష్టి పెడితేనే గిరిజన విద్యార్థులకు కళాశాల లైబ్రరీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది మరి వారు స్పందిస్తారా గిరిజన విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తారో..మరి వేచి చూడాలి.

పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ పూజలు.

పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,

తెలంగాణా రాష్ట్రం లోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా దేవాలయం నిర్మించి, విగ్రహ ప్రతిష్ట జరిపి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ద్వితీయ వార్షకోత్సవం నిర్వహించారు. బుధవారం దేవాలయంలో పూజారి మాధవన్ నంబూద్రి, పూజారి బృందావనం నరసింహా మూర్తిలి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హోమం, కళశాభిషేకం, అన్నదానం, పడి పూజామహోత్సవము నిర్వహించారు.

700 మందికి అన్నదానం : ఈ సందర్భంగా సుమారు 700 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల: పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు పాల్గొని పూజలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, బోగిని శ్రీను, నాగ భూషణం, లింగాపురం పావని, భట్టు మంజుల, మారుతి నాగేశ్వరరావు, మల్లెల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి....

- వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..
- పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వాట్, గర్భిణీ స్త్రీల వార్డ్,మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశు భ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శు చికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రి కి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపర్డెంట్ సరళ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశంలో ఇదే తొలి కుల గణన అని గొప్పలు చెప్పుకుంటుంది .

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 5. మీడియాతో బిజెపి ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్ మాట్లాడుతూ . ఈ రాష్ట్ర ప్రభుత్వం నిన్న అసెంబ్లీలో ప్రకటించినటువంటి కులాల వారి వివరాలు అన్ని కులాలను తక్కువ చేసి చూపించడం జరిగిందని, ముఖ్యంగా బీసీ కులాలను తక్కువ చేసి చూపించడం ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏమిటో అర్థమవుతుందని వారు స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తీవ్రంగా విమర్శించడం జరిగింది. ముస్లింలను, ముస్లిం బీసీలుగా చిత్రీకరించడం అంటే ఈ యొక్క ప్రభుత్వానికి బీసీల పైన ఉన్నటువంటి ప్రేమ ఎలాంటిదో అర్థమవుతుందని వారు మీడియా మిత్రులకు తెలియజేయడం జరిగింది. కాబట్టి రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2 కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను బుధవారం తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సామాజిక బాధ్యతగా సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రయత్నించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాలు ఇందు కోసం కృషి చేయాలని కోరారు. ఈ 2 కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర నాయకులు లింగబత్తిని కృష్ణ, ముత్యం ముఖేష్ గౌడ్, వెల్తూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్య రంగాన్ని సంక్షోభం లోకి నెడుతున్న ప్రభుత్వాలు.

పి. డి. ఎస్. యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్.

భద్రాచలంలో పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్య రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నదని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ లు తెలిపారు. బుధవారం భద్రాచలం పట్టణంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సందర్భంగా భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ లు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు, కుల,మత గణన లాంటి రాజకీయాలకు ఇస్తున్న విలువ ప్రభుత్వ విద్య రంగ బలోపేతానికి ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేక ఆర్థికపరమైన అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పేద విద్యార్థుల భవిష్యత్, జీవితాలతో చెలగాటమాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాలకు విరుద్ధంగా, వివిధ రాష్ట్రాల పరిధిలో కొనసాగుతున్న విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తినీ దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నదని తెలిపారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడా నిధులు లేక, నాణ్యమైన పరిశోధనలు జరుగక, పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ లు లేక విద్యా వ్యవస్థ కుంకుపడుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి, విద్య వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి కేంద్ర బడ్జెట్లో 10% ,రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ ,ప్రొఫెసర్ పోస్టులన్నింటిని శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ ర్యాలీ లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శించిన డప్పు డాన్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, కాంపాటీ పృథ్వి, బి .భాస్కర్, నరేందర్, ఎస్.అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి, అఖిల్, ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, మహేందర్, వినోద్ సంధ్య, గణేష్, కావ్య, రమేష్, సీతారాం, రాకేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

భారత మహిళా క్రికెటర్ త్రిషను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని భారత మహిళా క్రికెటర్ గొంగడి త్రిష మర్యాద పూర్వకంగా కలిశారు ఐసీసీ అండర్ 19 టి 20 ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిషను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కోటి రూపాయలు నజరానా అందించారు అండర్ 19 ప్రపంచ కప్ టీం లో మరో సభ్యురాలు ధృతి కేసరి టీం హెడ్ కోచ్ నౌషిన్ ట్రైనర్ శాలినికి 10 లక్షల చొప్పున ప్రకటించారు త్రిషను సత్కరించిన సీఎం భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని ఆశించారు టి20 వరల్డ్ కప్ టోర్నీ ఆరంభం నుంచి ఆల్ రౌండ్ ప్రదర్శనలో త్రిష అదరగొట్టింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు

మానవత్వాన్ని చాటుతున్న జర్నలిస్టు కిరణ్ గండికోట.

- మానవసేవయే మాధవసేవ కిరణ్ జర్నలిస్ట్.
- నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు తన వంతు సహాయ సహకారాలు.
- సొంత ఖర్చులతో సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట.
- జర్నలిస్ట్ కిరణ్ కు పలువురి అభినందనలు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 05 ,కొత్త గూడెంలో గత కొన్ని నెలలుగా కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి ఎన్నో ఇబ్బందులు పడుతూ ఫుట్ పాత్ మీద జీవనం సాగిస్తున్న వృద్ధుడు బాబూరావు. అతని దుర్భర జీవితాన్ని, కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి అతను పడుతున్న బాధను గమనించిన జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గత నెలలో ఉచిత వైద్య సేవలు అందేలా సహకరించి,తన స్వంత డబ్బుతో రెండు నెలలకు సరిపడా ఖరీదైన మందులు ఇప్పించాడు. సొంత అయిన వాళ్లే పట్టించుకోని పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి పలకరిస్తే ఎక్కడ సహాయం అడుగుతారేమోనని పరిచయం ఉన్న వాళ్ళు పక్కకి తప్పుకొని వెళ్తున్న నేటి రోజుల్లో, తనకేమీ కానటువంటి తనకు సంబంధం లేని నిర్భాగ్యుల పట్ల కిరణ్ కుమార్ ఔదార్యాన్ని చూపిస్తున్నాడు.చలికి వణుకుతూ ఫుట్ పాత్ మీద ఉన్నటువంటి అనాథలకు దుప్పట్లను స్వెటర్లను పంపిణీ చేసి నిర్భాగ్యుల పట్ల తన మానవత్వాన్ని చాటుకున్నాడు.

కాళ్లకు ఇన్ఫెక్షన్ అయిన బాబూరావును కిరణ్ స్వయంగా ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి దగ్గరుండి తాను కూడా ఫస్ట్ ఎయిడ్ చేయడంలో సహాయ పడ్డారు.

మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పిన మంచి మాటే స్ఫూర్తిగా కిరణ్ కుమార్ సేవలు నిలుస్తాయి.

వయస్సులో చిన్న వాడే అయినా కిరణ్ ఆలోచనలు, పనులు గొప్పవి అనడంలో అతిశయోక్తి లేదు.

ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలని కిరణ్ కోరుతున్నారు.కిరణ్ కుమార్ సేవలను పలువురు అభినందిస్తున్నారు. ఇటువంటి మంచి కార్యాలు కార్యక్రమాలు చేస్తున్న కిరణ్ జర్నలిస్టుగా ఉండడం జర్నలిస్టులకే గర్వకారణం.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు
- మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ లను అమలు జరపాలి

సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, ఫిబ్రవరి 5 : మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం , సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు . ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ , ఎస్టీ , బీసీ , అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు . పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం , సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు . ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్, సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్ , సీతక్కా సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు . అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని , జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు . ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు , నాయకులు ఎర్రగుట్ట రమేష్ , లంకా వెంకటేశ్వర్లు , ఊదగాని రంజిత్ , గుండ్ల రత్నబాబు , కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు .

ఆర్.ఎస్.ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ను దేశం నుండి బహిష్కరించాలి.

- ఎన్.ఎస్.యు.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులకు సురేష్ నాయక్.
- ఆర్.ఎస్.ఎస్ ఉగ్రవాద సంస్థగా దానిని వెంటనే బ్యాన్ చేయాలి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05, ఇటీవల కాలంలో ఆర్.ఎస్.ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వాక్యాలు దేశ పౌరులందరికీ కించపరిచే విధంగా ఉన్నందున వెంటనే వారి దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని ఎన్.ఎస్.యు.ఐ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. భారతదేశ పతాకాన్ని గౌరవించని ఈ సంస్థ ఉగ్రవాద సంస్థల కంటే చాలా ప్రమాదకరమైనది కాబట్టి వెంటనే వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుని దేశద్రోహ కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు భాను తేజ,తరుణ్,పార్థ సారథి,శ్రీశాంత్,వెంకటేష్,మార్క్ గౌతం,యోగి సనత్,శ్రీశాంత్,శివ, సందీప్,శశి వర్ధన్,తదితరులు పాల్గొన్నారు...

శాస్త్రవేత్తల కృషి వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నాం...

- సైన్స్ ఫెయిర్లు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత శక్తిని బయటకు తీసే విజ్ఞాన కేంద్రాలు...
- జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని

పెబ్బేరు ఫిబ్రవరి05 (సి కే న్యూస్) సైన్స్ ఫెయిర్లు విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసే విజ్ఞాన కేంద్రాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫేర్ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి.ఈ మూడు రోజుల పాటు ఎంతోమంది విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు సైన్స్ ఫెర్ కు హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు.చివరి రోజు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు.విద్యార్థుల మెడికల్ క్యాంపును సందర్శించి విద్యార్థులందరిని అభినందించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి వల్లే ఈరోజు మనం విద్యా, వైద్యరంగం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నామని శాస్త్రవేత్తల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

జవహర్ నగర్ లో భారీ ర్యాలీ నిర్వహించిన ఎమ్మార్పీఎస్

- ఇంటికో మనిషి మనిషికో డప్పుతో తరలి రావాలని పిలుపు
- ఈ కార్యక్రమానికి అన్ని కుల సంఘాలు,ప్రజా సంఘాల మద్దతు

సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ : వేల గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో జవహర్ నగర్ బాలాజీ నగర్ లోపెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యం ఆర్ పి యస్ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,మహిళా సంఘాలు,ప్రజా ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.షెడ్యూల్ కులాలకోటను కులాలవారీగా వర్గీకరించడానికి ఎస్సి వర్గీకరణ పోరాటం 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నాడని అన్నారు.

షెడ్యూల్ కులాల కోటలో ఉద్యోగాలు అవకాశాలు సమన్యాయం కోసం షెడ్యూల్ కులాల దమాషా ప్రకారం అందరికీ అందాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించిన విషయం గుర్తు చేశారు

మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ అంశం సామాజికంగాను రాజకీయంగాను కూడా నలిగిపోయిందని గుర్తు చేశారు.

భారత రాజ్యాంగం సామాజికమైన గౌరవాన్ని కల్పించడానికి విద్యా ఉద్యోగం సంక్షేమం రాజకీయరంగం లో సమానమైన వాటా అవసరమని భావించిన రాజ్యాంగ నిర్మాతలు అవకాశం కల్పించేందుకు రిజర్వేషన్లను ఏర్పరిచారు.

ఈ అవకాశాల కోసం అందరికీ సమానంగా అందాలని ప్రధానంగా శ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేస్తూ 59 కులాలకు దమాషా ప్రకారం పంచి పెట్టాలన్నది ఎస్సీ వర్గీకరణ అంశం అని అన్నారు.

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఉభయసభలు పచ్చ జెండా ఉపాయి. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నాలుగు సిఫారసులు చేసింది. దీంతో మూడు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం చూస్తున్న వారికి లబ్ధి చేకూరతదనిఅన్నారు.క్రిమిలేయర్ సిపారస్ ను తిరస్కరించింది. మంత్రిమండలి ఆమోదించిన అనంతరం సంబంధిత నివేదికను మంగళవారం శాసనసభ శాసన మండలి లో ప్రవేశపెట్టింది. రెండు చోట్ల నివేదికను ఆమోదం లభించింది.సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల ప్రజలు అందరూ కలిసి లక్ష డప్పులు వెయ్యి గొంతుకలో భాగంగా బాలాజీ నగర్ లో వర్గీకరణకు మద్దతుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు కుతాడి శ్రీనివాస్ ఎరుకల, మాజీ మేయర్ మేకల కావ్య యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,చైతన్య మహిళా సంఘం ఆలూరి సావిత్రి,పిడిఎమ్ కుమార్,ప్రజా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు జాన్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావు జిట్ట శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, పలు సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపగా అన్ని బస్తీల్లో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.ఈ కార్యక్రమానికి సహకరించిన అన్ని కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు అదేవిధంగా జవహర్ నగర్ ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాప్రా మండల ఇన్చార్జి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

కీసర పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బాధ్యత స్వీకరించిన కే,శ్రీనివాస్

ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన నేషనల్ బంజారా జిల్లా అధ్యక్షులు రవిరాజ్ రాథోడ్

సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ కే, శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు తదనంతరం ఎస్ఐ లు లక్ష్మణ్,నాగరాజు లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ మండలంలో కొంతమంది యువత మద్యం మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని చెడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని వారు కోరారు. మండలంలో జరిగే నేరాలను అదుపు చేయాలని మనవి చేశారు..భద్రత భరోసా కల్పించాలని పోలీసు శాఖ అంటే శ్రీరామరక్ష లాగా ఉండాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ సీఐ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం 24గం,లు.అందుబాటులోనే ఉంటాను. ఏదైనా ఆపద వస్తే, అవసరమైతే అర్ధరాత్రి కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాది మురళి నాయక్, శ్రీనివాస్, నాయకులు షేక్ మౌలా,జరుపల హరి నాయక్, మహేందర్ నాయక్, కే అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

త్రిషకు ప్రభుత్వ సహాయం పట్ల హర్షం.

- తోటమల్ల బాలయోగి నెహ్రూ కప్ వ్యవస్థాపకులు

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05, ప్రపంచ కప్ అండర్ -19 మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను కైవసం చేసుకోవడంలో కీలక భూమిక పోషించిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి రూ.1 కోటి ఆర్థిక సహకారం ప్రకటించటం పట్ల నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని భద్రాచలం కు చెందిన యువతి గొంగడి త్రిష నిరూపించిందని, అలాగే తమ బిడ్డలను లక్ష్యాల వైపు నడిపించాలంటే తల్లిదండ్రుల పాత్ర ఎలా ఉండాలో... త్రిష తండ్రి రామిరెడ్డి కుటుంబం కళ్లకు కట్టినట్లు చూపించిందని నేటి యువతకు త్రిష మార్గ దర్శకమని తెలిపారు. భవిష్యత్తులో త్రిష మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలంలో త్వరలో త్రిష అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు..

విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే కాంగ్రెస్ ను గద్దె దించే వరకు కొట్లాడుతాం...

- డి.కిరణ్ , ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి.
- పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించాలి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు పాల్వంచ పట్టణ కేంద్రంలో పెద్దమ్మ గుడి రాయల్ ఫంక్షన్ హాల్ వద్ద ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభ సూచికగా స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి కేటీపీఎస్ గేట్ వరకు విద్యార్థి మహాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అప్ గ్రేడ్ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. నల్లమల్ల సురేష్, శరభారెడ్డి వంటి అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరైనట్లు తెలిపారు, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదం కై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. వాళ్ళ అమ్మాయి రాష్ట్రానికి ఎడ్యుకేషన్ మంత్రి లేదని, కానీ ఎక్సైజ్ మంత్రి ఉన్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి అభిమన్యు, జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ భూపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా నాయకులు బి సాయి, నవీన్ , నాగేష్, వరుణ్ , తేజ తదితరులు పాల్గొన్నారు.

కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాలు

- జాతరకు కోటి 50 లక్షల నిధులు మంజూరు చేయాలని చీఫ్ విప్ మహేంద్ర రెడ్డి గారికి వినతి పత్రం
- మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి

సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ : ఈ నెల 24 నుండి మార్చి 1 వరకు జరిగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం శ్రీ రామలింగేశ్వర దేవస్థానం కీసరగుట్ట మహాశివరాత్రి ఉత్సవాల జాతర సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రో గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొనడం జరిగింది.అలాగే జాతర ఏర్పాట్ల కై ప్రభుత్వం నుండి ప్రతి యేటా1కోటి రూపాయలు నిధులు మంజూరు అవుతున్నాయని ఈ సంవత్సరం 1కోటి 50లక్షలు నిధులు మంజూరు చేయాలనీ సీఎం గారికి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి గారి ద్వారా వినతిపత్రం అందివడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు డిపార్ట్మెంట్ వారు కాంగ్రెస్ కార్యకర్తలు బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

ఎటపాక మండలంలో మౌలిక వసతులు కల్పించాలని వినతి.

ట్రైబల్ మినిస్టర్ ని కలిసిన కణితి మధు తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీసెల్ అధ్యక్షులు.

సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,రంపచోడవరం లో శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలిసి ఎటపాక మండలంలోని 21 ఒక్క పంచాయతీలో గత ఐదు సంవత్సరాలు అభివృద్ధికి నోచుకోలేదని, మన కూటమి ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉందని కనుక 21 పంచాయతీల లో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో భవనాలు వంట షెడ్లు నీటి కొరతతో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వారికి.సరైన వసతులు ఏర్పాటు చేయాలని అలాగే. మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు ఏర్పాటు చేయాలని. అలాగే రైతులకు సోలార్ పంట బోర్లు ఏర్పాటు చేసి రైతులు ఆదుకోవాలని, పలు సమస్యల మీద మెమో రాండం ఇవ్వడం జరిగింది మంత్రిగారు సానుకూలంగా స్పందించి తెలియజేసిన ప్రతి సమస్యని పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంత్రిని కలిసిన వారు ముప్వ శ్రీను అరకు పార్లమెంటరీ కార్యదర్శి ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు. నలజాల మధు ఎటపాక మండలం తెలుగు యువత అధ్యక్షులు ముత్యం సురేష్. బీసీ సెల్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ...

పెబ్బేరు ఫిబ్రవరి05 (సి కే న్యూస్)పెబ్బేరు పట్టణ మాజీ కౌన్సిలర్ సామాజిక కార్యకర్త అక్కమ్మ మనవరాలు పుట్టినరోజు సందర్భంగా ఆమె ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సావిత్రిబాయి పూలే ఫోటో ఉన్న 66 పరీక్ష ప్యాడ్లు,పంపిణీ చేశారు. విద్యార్థిని,విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అక్కమ్మ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయరాములు ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సంపన్నులకు దోచి పెట్టే బడ్జెట్...

- సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మచారి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా సిఐటియు,ఐద్వా,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భద్రాచలంలో నిరసన కార్యక్రమం చేపట్టి బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకు మహిళలకు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. సంపన్న వర్గాలకు, పెట్టు బడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్ గా ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పంచేప్రతిపాదనలు బడ్జెట్ లోలేవని పెర్కొన్నారు. దేశ సంపదనంతా కార్పోరేట్ల కు దోశ పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పేదరికం, నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ బడ్జెట్ వ్యతిరేకించాలని కోరారు. కార్మిక వర్గాన్ని నట్టేట ముంచుతూ పెట్టుబడిదారులకు ఉడిగం చేస్తూ ఆర్థిక దివాలా కోరు తనానికి నిదర్శనమని అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసిందని ఈ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణకు రావాల్సిన నిధులు తేవడంలో పూర్తిగా బిజెపి విఫలమైందన్నారు. తక్షణమే కార్మిక కర్షక వ్యతిరేకమైన బడ్జెట్ ను ఉపసంహరించు కోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పనిగంటలు పెంచి పెట్టుబడిదారులకు లభాలుపెంచే చర్యలను బడ్జెట్ లో ప్రతిపాదించటం దుర్మార్గమైన చర్యగా నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యంబినర్సా రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామ్ని, ఐద్వానాయ కురాళ్ళు, యు. జ్యోతి, జి. జ్యోతి, కెవిపియస్ నాయకులు కోరాడ శ్రీను సిఐటియు నాయకులు వేణు, అజయ్, రాయల. రాములు, యంవి. యస్ నారయణ, గజ్జలరాజు తదితరులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలి.

- ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జమలయ్య.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,(సాయి కౌశిక్),ఫిబ్రవరి 05, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానికి ఏఐటీయూసీ కార్యాలయం 'శేషగిరి భవన్'లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ ఆటో, ప్రవేటు వాహనాలను నడుపుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్న రవాణా రంగ కార్మికుల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు తరహాలో రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులు ఉద్యమిస్తున్నా కేంద్రప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు పై తీర్మానం చేసి కేంద్రంపై వత్తిడి తేవాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడం తో ఆటో కార్మికులు నష్టపోతున్నారని ఈ నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రభి కార్మికుడికి రూ.12 వేలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఈ చలాన్లు, పన్నుల నుంచి మినహాయించాలని, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశం లో నాయకులు బత్తులు సత్యనారాయణ, మర్రి కృష్ణ, భాస్కర్ జనార్ధన్, ఆరెల్లి కృష్ణ, నరసింహ గణేష్, చింటూ, కోటి రామరాజు, రాజు, రాంబాబు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

ఆహ్వానించిన టిపిసిసి ఉపాధ్యాక్షుడు అటవీ శాఖ చైర్మన్ భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోదెం వీరయ్య.

సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి :షేక్ రహీమ్: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చింతూరు పంచాయతీ పరిధిలోని చింతూరు గ్రామంలో నుండి 40 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ నుండి వచ్చిన టిఆర్ఎస్ కార్యకర్తలు గుగ్గిళ్ళ ఆనంద్,గుద్దేటి గోపి గుద్దేటి తిరుపతి, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నమ్ముతూ మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతూ ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్క పేద కుటుంబానికి సంక్షేమ పథకం అందే విధంగా చర్యలు తీసుకునే ఒక మంచి నాయకుడు సమక్షంలో మేము కాంగ్రెస్ పార్టీలో చేరటం మాకు సంతోషకరమైన విషయయం అని తెలియజేశారు. వీరంతా కలిసి చింతూరు పంచాయతీ సీనియర్ కాంగ్రెస్ నేత బంధం కృష్ణ నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అటవీ శాఖ డెవలప్మెంట్ చైర్మన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు .

ఈ యొక్క విషయం గురించి పోదెం వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందజేస్తామని అలాగే కాంగ్రెస్ పార్టీ నుండి రేపు జరగబోయే స్థానిక ఎలక్షన్స్ లో పార్టీ నిలబెట్టిన క్యాండిడేట్లని ప్రతి ఒక్కరిని గెలిపించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అంతేకాకుండా నూతనంగా కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం తీసుకున్న సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియమించే స్థానిక ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో వాజేడు మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లె డేనార్జన్ రావు, యూత్ మండల అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు, వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పూనెం రాంబాబు సీనియర్ నేత నల్లగాని రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల ను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ హైమావతి

(సీ కే న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా డి డబ్ల్యూవో, మండల స్పెషల్ ఆఫీసర్ హైమమతి ఆకస్మిక తనిఖీ చేశారు,ఆమె ఈ సందర్భంగా మాట్లాడతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు, అనంతరం పాఠశాలలో ఉన్నటువంటి పంట గదిని సందర్శించారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,అలాగే విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి పేరు తేవాలని వారు విద్యార్థులకు కోరారు,ఈ కార్యక్రమం లో మండల అధికారులు,ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఆక్షేపించిన రాజవరప్రసాద్

- తెలంగాణలోని ఏదైనా ఒక మండలాన్ని గాని, ఒక పట్టణాన్ని గాని, ఒక గ్రామాన్ని గానీ నమూనాగా తీసుకొని బోగస్ ఓట్ల ఏరివేత చేపడుదాం.. మీరు మాట్లాడింది వాస్తవమని తేలితే మీ కార్యాలయం ముందు ముక్కు భూమికి రాస్తానని సవాల్ చేస్తున్నాను.
- తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్

సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 5:నిన్న షాద్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కులగణన సంబంధించిన విషయం మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో బీఆర్ఎస్ పార్టీ లక్షలాది దొంగ ఓట్లను చేర్పించిందని మాట్లాడ్డం అత్యంత ఆక్షేపణీయం. ఎమ్మెల్యే గారూ తొమ్మిది నెలల క్రితం జరిగిన ఎంపీ ఎన్నికల్లోని ఓటర్ల జాబితా తో కూడా కులగణన సర్వే సరిపోలడం లేదు. పైగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సీట్లు గెలిచింది బీఆర్ఎస్ పార్టీ ఒక సీటు కూడా గెలవలేదు. మీరన్నదే వాస్తవం అయితే అన్ని సీట్లు బిఆర్ఎస్ పార్టీ గెలిచేది కదా. పకడ్బందీగా నిర్వహించామని మీరు చెబుతున్నా.. నాలాంటి వాళ్ల దగ్గర కూడా ఫోన్ ద్వారానే సమాచారం తీసుకొని వాళ్లే సంతకాలు పెట్టుకున్నారు. ఇది వాస్తవం పరిపాలన మీద పట్టు లేకుండా, వ్యవస్థను గాలికి వదిలి, తమ పొరపాట్లను ఎత్తి చూపిన కుల సంఘాలు, ప్రతిపక్ష పార్టీలపై బురద జల్లడం మీ హోదాకు సరికాదు. వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడిన మాటల్లో ఏ మాత్రం వాస్తవమున్నా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని లక్షల బోగస్ ఓట్లను బిఆర్ఎస్ పార్టీ చేర్పించిందో బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. సొంత పార్టీ ప్రజా ప్రతినిధుల్నే ఒప్పించుకోలేని తలతిక్క సర్వే చేసి అదే వాస్తవం అని చెప్పడం ప్రజల్ని మోసం చేయడమే.

విశాఖ సిటీ పోలీసుల విజిబుల్ పోలిసింగ్ మరియు సైబర్ నేరాలు పై అవగాహన

సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్) ఫిబ్రవరి 05 : డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నగర ప్రజల భద్రత దృష్ట్యా మరియు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, ప్రతి రోజు పోలీసు అధికారులు మరియు సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, వాహనాలు తనిఖీ చేస్తూ, అపరిచితలను, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను విచారిస్తున్నారు. మరియు సైబర్ నేరాలు పై పోస్టర్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థి నీరజ్ మృతి బాధాకరం

ఈ తరహా ఘటనలు చోటు చేసుకోవద్దు

విద్యార్థి మృతి పై తీవ్ర విచార%శీ% వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 5:షాద్ నగర్ పట్టణానికి చెందిన నీరజ్ అనే పదవ తరగతి విద్యార్థి పాఠశాల భవనం పైనుంచి దూకి మృతి చెందడం చాలా బాధాకరమని, దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు. చదువు పేరుతో చిన్నారి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, విద్యార్థులకు నచ్చిన వాతావరణం లో విద్యా బోధన చేయడం శ్రేయస్కరమని అభిప్రాయపడ్డారు. నీరజ్ అనే విద్యార్థి మృతి వారి కుటుంబానికి తీరనిలోటని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలపడంతో పాటు విద్యార్థి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

తన గానామృతంతో యావత్ భారతీయ సినీరంగాన్నే ఉర్రూతలూగించిన గాయని భారతరత్న లతా మంగేష్కర్

నేడు ఆమె వర్ధంతి

30 వేల పాటలు పాడిన ఏకైక గాయనిగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు

(పెండ్యాల రామ్ కుమార్, మంథని)

ఆమె పాడితే చాలు కళాభిమానుల గుండెలు పరవళ్లు తొక్కుతాయి... ఆమె గానామృతం యావత్ భారతీయ సినీరంగాన్నే ఉర్రూతలూగించింది. భారతీయ సినిమా చరిత్రలో ఆమె పాడిన ప్రతీ పాటదీ ఒక ప్రత్యేకత. ఆమె జీవితం ఎందరో భావి గాయక, గాయనీమణులకు ఆదర్శం. ఆమె పేరే "లతా మంగేష్కర్". భారతకోకిలగా, గాన సరస్వతిగా అభిమానులు ముద్దుగా పిలుచుకొనే ఆ మేటి గాయని అందర్ని వదిలి 2022 ఫిబ్రవరి 6 న 92 వయస్సు లో దివికేగింది.

1929 సెప్టెంబరు 28 తేదీన సుప్రసిద్ధ సంగీతకారుడు దీనానాథ్ మంగేష్కర్‌కు పెద్ద కుమార్తెగా జన్మించిన లతా మంగేష్కర్ అయిదవ ఏటనే సంగీతంపై మక్కువను పెంచుకున్నారు. కె.ఎల్ సైగల్ పాటలకుఆమె వీరాభిమాని. పదమూడేళ్ల వయసులో తండ్రి చనిపోయాక.. కుటుంబ పోషణ తన మీద పడడంతో లతా మంగేష్కర్ సినీ రంగంలోకి నటిగా, గాయనిగా ప్రవేశించాల్సి వచ్చింది. 1942లో పహ్లా మంగళ్ గౌర్ అనే చిత్రంలో నటించి, పాటలు కూడా పాడారు. గులాం హైదర్ అనే సంగీత దర్శకుడు లతను తన కన్నబిడ్డగా భావించి, ప్రోత్సహం ఇవ్వడంతో ఆమె మంచి నేపథ్యగాయకురాలిగా పేరు తెచ్చుకుంది. తొలుత జీవన్ యాత్ర, మందిర్ లాంటి సినిమాల్లో పాటలుపాడినా, ఆ తర్వాత అల్బేలా, ఛత్రపతి శివాజీ, అనార్కలి వంటి హిట్ చిత్రాలు లత పాటలను ఎందరో అభిమానులకు చేరవేశాయి.

లతా నేపథ్య గాయకురాలిగా కొనసాగుతున్న కాలంలో ఖుర్షీద్, నూర్జహాన్ గాయనిలుగా వెలుగుందుతున్నారు. దేశ విభజన సమయంలో వీరు పాకిస్థాన్ వెళ్లడం.. నేపథ్య సంగీతానికి ప్రాధాన్యత పెరగడం లతా మంగేష్కర్కు కలిసొచ్చింది. తర్వాత

మంచి నేపథ్య గాయనిగా పేరు తెచ్చుకున్నారు. సినీ ప్రయాణం ప్రారంభంలోనే లతా.. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. ఓ మరాఠి చిత్రం కోసం ఆమె పాడిన తొలి పాటను తొలగించారు. ఆ తర్వాత 'మజ్‌బూర్'లోని 'దిల్ మేరా తోడా' పాట పాడారు. ఇది విన్న వారంతా ఆమెను విమర్శించారు. దీనిని సవాలుగా తీసుకున్న ఈమె.. ఉర్దూలో సంగీత శిక్షణ తీసుకున్నారు.అనంతరం 'మహల్' సినిమాలోని ఆయేగా ఆయేగా పాటతో లతాజీ దశ తిరిగింది. వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా చేసింది.

భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు లతా మంగేష్కర్. ప్రముఖ శాస్త్రీయ గాయకురాలు ఎం.ఎస్. సుబ్బలక్ష్మి తరువాత ఇటువంటి ఘనత సాధించిన విశిష్ట వ్యక్తి ఈమె ఒక్కరే కావటం గమనార్హం.ఈమె 1948 నుండి 1978 వరకు 30,000 పాటలు పాడిన ఏకైక గాయనిగా లత గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో పేరు సంపాదించారు . అలాగే గానకోకిల అనే బిరుదును సొంతం చేసుకున్నారు. ఈమె తెలుగులో సంతానం (నిదురపోరా తమ్ముడా, సుసర్ల దక్షిణామూర్తి), ఆఖరి పోరాటం (తెల్లచీరకు, ఇళయ రాజా) మొదలైన పాటలు పాడారు .టైం మేగజైన్ కవర్ పేజీ స్టోరీగా లతామంగేష్కర్ గురించి వ్యాసాన్ని ప్రచురించి ఆమెను "భారతీయ నేపథ్యగాయకుల రాణి" గా పేర్కొనడం విశేషం.

లతాజీ నోట వినిపించని అందమైన రాగం లేదు. ఆమె పాటతో పరవశించని భారతీయ గీతాభిమాని లేదు. భజనలైనా, భక్తి సంకీర్తనలైనా, దేశభక్తి గీతమైనా, ప్రేమ గానమైనా, విషాద రాగమైనా, వియోగ భరిత ఆలాపన అయినా.. లతాజీ పాడిందే పాట. ఆమె నోట వినిపించిందే పాట. అందుకే ఆమె ఇంటి ముంగిట వద్దకే అనేక అవార్డులు నడుచుకుంటూ వచ్చాయి. 1969లో పద్మభూషణ్, 1999లో పద్మవిభూషణ్, 2001లో భారతరత్న పురాస్కారాలతో

భారత ప్రభుత్వం ఆమెను సత్కరించింది. ఎన్‌టీఆర్, ఏఎన్నార్, మహారాష్ట్ర భూషణ్ అవార్డులను దక్కించుకున్నారు. రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి కేంద్రం సన్మానించింది.

భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు. ప్రముఖ శాస్త్రీయ గాయకురాలు ఎం.ఎస్. సుబ్బలక్ష్మి తరువాత ఇటువంటి ఘనత సాధించిన విశిష్ట వ్యక్తి ఈమె ఒక్కరే కావటం గమనార్హం.

తన గళంతో ఎన్నో అద్భుతాలు సృష్టించి, కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న

లతా మంగేష్కర్.. కె.ఎల్ సైగల్ పాటలకు వీరాభిమాని. 1962లో లతా మంగేష్కర్‌పై స్లో పాయిజన్‌ను ప్రయోగించారు. దీనివల్ల ఆమె దాదాపు 3 నెలల పాటు మంచం పట్టారు. ఆ విష ప్రయోగం చేసిందెవరో ఇప్పటికీ తేలలేదు. 2022 ఫిబ్రవరి 6న ముంబై బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో లతా మంగేష్కర్ కరోనా అనంతర ఆరోగ్య సమస్యలకు చికిత్స పొందుతూ కన్నుమూసారు. చనిపోయేనాటికి ఆమె వయస్సు 92 సంవత్సరాలు.ఆమె జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం రెండు రోజులు 2022 ఫిబ్రవరి 6, 7 తేదీలు సంతాప దినాలను ప్రకటించింది.

అవినీతిని బయటపెట్టినందుకు ఐపీఎస్ పై హత్యాయత్నం

చెన్నై, ఫిబ్రవరి 5, : ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిన సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం సంచలనంగా మారింది. తనను హతమార్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె డీజీపీకి రాసిన లేఖ వెలుగులోకి రావడంతో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. తమిళనాడు జరిగిన ఈ ఘటనపై రాజకీయ దుమారం రేగుతోంది. డీజీపీ శంకర్ జివాల్‌కు అడిషినల్ డీజీపీ కల్పనా నాయక్ రాసిన లేఖ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది జులై 29న చెన్నై నగరంలోని తన కార్యాలయం మంటల్లో కాలిబూడిదయ్యిందని, ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ఆ లేఖలో ఏడీజీపీ పేర్కొన్నారు.తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంగా అనుమానిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. పోలీసు శాఖలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, జైలువార్డెన్లు, ఫైర్ సిబ్బంది ఉద్యోగాల భర్తీలో జరిగిన అవకతవకలను బయటపెట్టిన కొద్ది రోజులకే ఈ ఘటన జరిగిందని సీనియర్ ఐపీఎస్ అధికారిణి లేఖలో తెలిపారు. కోర్టు ఉత్తర్వులను అధిగమించి ఎంపిక ప్రక్రియను అడ్డుకుని.. దానివల్ల జరగబోయే అప్రతిష్ట నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడానని చెప్పారు. అదే తన ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టిందని కల్పనా నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన రోజున కొద్ది నిమిషాలకు ముందు కార్యాలయానికి తాను వెళ్లుంటే ప్రాణాలు పోగొట్టుకునేదాన్ని అని చెప్పారు. ఉద్యోగాల ఎంపిక తన ఆమోదం లేకుండానే జరిగినట్లు ఆమె ఆరోపించారు.ఓ సీనియర్ పోలీసు అధికారి ప్రాణాలకే భద్రత లేనప్పుడు, సాధారణ పోలీసుల పరిస్థితి ఏంటి? అని నాయక్ ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన 15 రోజుల తర్వాత ఆగస్టు 15న తాను డీజీపీకి లేఖ రాశానని, దాని ప్రతులను హోంశాఖ కార్యదర్శి, చెన్నై పోలీస్ కమిషనర్‌కు కూడా పంపినట్లు చెప్పారు. తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంపై విచారణ జరపాలంటూ ఆరునెలల కిందటే ఆదేశించినప్పటికీ నివేదిక ఇంకా బయటపెట్టలేదన్నారు.అటు, ఏడీజీపీ కల్పనా నాయక్ ఆరోపణలపై డీజీపీ వివరణ ఇచ్చారు. ఆమె ఆఫీసులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం వెనుక ఎలాంటి కుట్రలు లేవన్నారు. ఆ సంఘటన ప్రమాదంగానే భావిస్తున్నామని డీజీపీ శంకర్ జివాల్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డీజీపీ ఆఫీసులో ఆమె ఫిర్యాదు చేశారని, దీనిపై ఎగ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని వివరించారు. ఫోరెన్సిక్, అగ్నిమాపకశాఖ నిపుణులు, విద్యుత్ శాఖ అధికారుల ఘటనా స్థలిలో ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు.అటు, ఏడీజీపీ లేఖపై మాజీ సీఎం, ప్రతిపక్షనేత ఎడిప్పాడి పళనిసామి స్పందిస్తూ.. ఉద్యోగ నియమాకాల్లో అవినీతిని బట్టబయలు చేసిన ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం జరగడంగ్రాంతికి గురిచేసిందని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఏం చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. దీనిపై మద్రాసు హైకోర్టు న్యాయమూర్తితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని పీఎంకే అధినేత ఎస్ రాందాస్ డిమాండ్ చేశారు.

58: 42 వాటానే... తేల్చి చెప్పిన కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5, : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి దశాబ్ద కాలం దాటింది. అయినా సరే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని పేచీ నెలకొంది. రాష్ట్రాలు, విభజన వ్యవహారాలపై నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే కేంద్ర హోంశాఖ ఈ అంశంపై పలుమార్లు అనేక సమావేశాలు నిర్వహించినా ఫలితం లేకపోయింది.కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన హైలెవెల్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్, తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా రెండు రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు పలికింది. మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదని, కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదని సుతిమెత్తగా మొట్టికాయలు వేసింది. తదుపరి సమావేశం నాటికి షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన సంస్థల విభజన విషయంలో లీగల్ ఒపీనియన్‌తో రావాలని, వాటి పంపకాలకు సిద్ధంగా ఉండాలని సూచించింది. సమన్వయం, ఏకాభిప్రాయం, పట్టువిడుపు ధోరణితోనే అపరిష్కృత అంశాలకు పరిష్కారం వెతకాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు.రాష్ట్రాల విభజన అన్నాక ఉమ్మడి ఆస్తులు, అప్పులను కూడా పంచుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించే క్రమంలో ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల విభజన వంటి అంశాల్లో జనాభా దామాషా నిష్పత్తిని అనుసరించారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనాభా ప్రకారం 58:42 నిష్పత్తిలో.. అంటే 58 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 42 శాతం వాటా తెలంగాణకు దక్కేలా ప్రతిపాదనలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఉద్యోగులు, రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి ఆస్తులు, రాష్ట్రం వెలుపల ఉన్న ఉమ్మడి ఆస్తులు, విద్యా సంస్థలు, ఉమ్మడి రుణాలు వంటి అనేకాంశాలను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో పొందుపరిచి, వాటిని ఎలా విభజించుకోవాలో సూచించారు. ఈ ప్రకారం ఇప్పటికే అనేక ప్రభుత్వ విభాగాలు, వాటిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, ఉమ్మడి నిధులు వంటివన్నీ విభజించుకుని పదేళ్లుగా ఎవరికి వారు పరిపాలన చేసుకుంటున్నారు.అయితే విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఈ రెండు షెడ్యూళ్లలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ వంటి పదుల కొద్ది సంస్థలు ఉన్నాయి. వీటిలో చాలా సంస్థల విభజన పూర్తయినప్పటికీ.. రెండు షెడ్యూళ్లలో పొందుపరిచిన సుమారు 20 సంస్థల విభజన విషయంలోనే పేచీ నెలకొంది. వివాదాస్పదంగా ఉన్న సంస్థల్లో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్, తెలుగు అకాడమి, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమి వంటి సంస్థలు ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం షీలా బెడె నేతృత్వంలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి విస్తృత సంప్రదింపుల తర్వాత కొన్ని సిఫార్సులు కూడా చేసింది. అయినా సరే.. రెండు రాష్ట్రాలు తమ వైఖరి విషయంలో మొండిపట్టుతో ఉన్నాయి.చాలా

సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా ఉండడంతో వాటికి సంబంధించిన స్థిరాస్తులు సైతం తెలంగాణ భూభాగంలోనే ఉన్నాయి. వీటితో పాటు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్, కార్పొరేషన్లను విభజించే క్రమంలోనే పేచీ ఏర్పడుతోంది. ఆస్తుల్లో ఎక్కువ వాటా, అప్పుల విషయానికి వచ్చేసరికి తమకు సంబంధం లేదు అన్నట్టుగా రెండు రాష్ట్రాలు ప్రవర్తిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వైఖరిపైనే కేంద్ర హోంశాఖ అసహనంగా ఉంది. అందుకే హైలెవెల్ మీటింగ్‌లో పట్టువిడుపులు, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శించాలని హితవు పలికింది.

అక్రమవలసదారులను పంపించేయండి

గౌహతి, ఫిబ్రవరి 5, అస్సాం రాష్ట్ర ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడ్డ వారిని వారి స్వస్థలాలకు పంపించి వేయకుండా చాలా కాలంగా నిర్బంధించడం పట్ల ఫైర్ అయింది. వారందరినీ తిరిగి పంపించేందు కోసం శుభ ముహూర్తం కోసం వేచి చూస్తున్నారా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. వెంటనే వారందరినీ వారి స్వస్థలాలకు పంపించి వేయమంటూ ఆదేశాలు జారీ చేసింది. అందుకోసం రెండు వారాల సమయం కూడా కేటాయించింది. అస్సాం సహా మరికొన్ని రాష్ట్రాల్లోకి విదేశాల నుంచి అనేక మంది వలసగా వస్తున్నారు. ఇటీవల కాలంలో అక్రమ చొరబాట్లు ఎక్కువ కాగా.. అస్సాం సర్కారు చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే మొత్తం 270 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసింది. ఆపై వారిని నిర్బంధ కేంద్రాల్లో బంధించింది. అయితే గతేడాది డిసెంబర్ 9వ తేదీన ఇందులో అనేక మందిని వారి స్వస్థలాలకు పంపించి వేసింది. కానీ 63 మందిని మాత్రం అలాగే ఉంచింది. ఇప్పటికీ వీరంతా నిర్బంధ కేంద్రాల్లోనే ఉంటున్నారు. దీనిపై ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు అయిందిఅక్రమంగా అస్సాం రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వారిని దేశాలకు పంపాలంటూ వచ్చిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే సుప్రీం కోర్టు అస్సాం రాష్ట్ర సర్కారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరైనా దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని తెలిసిన వెంటనే వారిని తిరిగి వారి స్వస్థలాలకు పంపించి వేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. అలాగే నిర్బంధంలో ఉన్న విదేశీయులను వారి దేశాలకు పంపమని చెబితే.. వారు చిరునామా తెలియదని చెప్పి.. తరలింపు ప్రక్రియ ప్రారంభించడానికి నిరాకరిస్తున్నారంటూ మండి పడింది.చిరునామాలు తెలియవనే కారణంతో వారిని జీవితాంతం నిర్బంధ కేంద్రాల్లోనే ఉంచలేము కదా అంటూ అస్సాం సర్కారుకు తెలిపింది. వారికి వారి చిరునామాలు తెలిసిన తెలియకపోయినా.. అవి మనం పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. చొరబాటు దార్లను పంపడం కోసం మీరేమీ ముహూర్తం చూడడం లేదు కదా అంటూ ప్రశ్నించింది. అలాగే నిర్బంధ కేంద్రాల్లో ఉంచిన 63 మంది విదేశీయులను రెండు వారాల్లోగా పంపించి వేయాలంటూ జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది.

13న బిగ్ మీటింగ్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5, : అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటింటనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశంఅమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటింటనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశం అవుతున్నారు.అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు దేశాల సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన.. విశ్వాసపూరిత భాగస్వామ్యానికి– భారత్ కట్టుబడి ఉందని ట్రంప్‌కు తెలిపారు మోదీ. భారత్–అమెరికా ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం కలసి పనిచేద్దామని ట్రంప్‌కు వివరించారు మోదీ.మోదీ, ట్రంప్ చర్చలపై వైట్‌హౌస్ అధికారిక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపై ఈ ఫోన్‌కాల్‌లో చర్చ జరిగిందని తెలిపింది. అలాగే రెండుదేశల మధ్య పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ మధ్య చర్చ జరిగిందని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఆ ప్రకటనలో వివరించింది. దీంతోపాటు అమెరికా తయారుచేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారు. మరోవైపు రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ జరిగింది. ఈ ఏడాది తొలిసారి భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఈ ఫోన్‌కాల్‌లో చర్చించారని వైట్‌హౌస్ వివరించింది.అయితే ఇప్పటికే అక్రమ వలసదారులపై అమెరికా కొరడా ఝుళిపించింది. అక్రమ వలసలపై మోదీ, సరైన నిర్ణయం తీసుకుంటారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో ట్రంప్– మోదీ బిగ్ మీటింగ్‌లో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది.

వైరా మండలం లో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి

వైరా మండలం లో విప్పలమడక, సిరిపురం గ్రామాలలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు ప్రకటించిన అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా మండలం విప్పల మడక గ్రామం లో ధాన్యం రాశు లు వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి 31 వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది చివరి తేదీ గడువు కంటే నాలుగు రోజుల ముందుగానే కొనుగోలు నిలుపుదల చేశారు అని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు అలస్యం కావడం వల్ల వరి కోతలు జనవరి రెండవ వారం లోకూడా జరిగాయి అని అన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోలు సమస్య పై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దృష్టి కి రైతులు తీసుకువచ్చారు అని ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అధికారులను రెవెన్యూ మంత్రి అందేశించిన ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు ,మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, ఎస్ కె జానిమియా, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దెవభక్తిని అర్జున్ రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు, పుల్లారావు, రైతులు పాల్గొన్నారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

ఎన్నికలకు వ్యూహకర్తలు అనివార్యమేనా

ఎన్నికలు జరుగుతున్నాయంటే వ్యూహకర్తల అవసరం ప్రతి పార్టీకి ఉంటుంది. రాజకీయాల్లో దక్కామొక్కీలు తిన్న పార్టీ అధినేతలు, అనుభవం, వ్యూహాలలో పేరున్న వారు కూడా ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడుతున్నారు. అంటే వీరి ప్లానింగ్ సక్రమంగా లేకనా? జనం నాడి గతంలో మాదిరిగా పట్టుకోలేకపోతున్నారా? జనరేషన్ గ్యాప్ తో ఈ సమస్య వచ్చిందా? అన్న ప్రశ్నలు పక్కన పెడితే ఎన్నికల్లో అన్ని పార్టీలకూ స్ట్రాటజిస్టుల అవసరం మాత్రం ఉందని అంటున్నారు. అందుకోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించడానికి కూడా పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోని అన్ని పార్టీల పరిస్థితి అలాగే ఉంది. పశ్చిమ బెంగాల్ లోమమత బెనర్జీ కూడా శాసనసభ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా నియమించుకుని మూడోసారి విజయం సాధించారు.గతంలో నేతలు ఒక అంచనా వేసేవారు. నియోజకవర్గాల వారీగా నేతలను ఎంపిక చేసేవారు. దానికి అనేక పద్ధతులను పాటించేవారు. సామాజికవర్గంతో పాటు ధనంతో పాటు పట్టు నేతలకు ఉందా? అని పరిశీలన చేసి టిక్కెట్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు జనం మూడ్ మారింది. ప్రజలు ఏం కోరుకుంటున్నారు? ఎవరిని తమ నేతగా భావిస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది. సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి కూడా ఏ మాత్రం పనిచేయడం లేదని గతకొన్ని ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. జనం మూడ్ ను బట్టి అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. అది ఒక్కరి వల్ల కాదు. అందుకు టీం అవసరం. సర్వేలు అంతే ముఖ్యం. జనాభిప్రాయానికి అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేస్తే అధికారానికి దగ్గరవుతామన్న నమ్మకం ఇటీవల పార్టీ నేతల్లో పెరిగిపోయింది. అందుకే ఎన్నికల వ్యూహకర్తలకు డిమాండ్ పెరిగిపోయింది. ప్రశాంత్ కిషోర్ అందుకున్న వరస విజయాల తర్వాత ఈ ట్రెండ్ మరింత ఎక్కువయింది. తెలుగు రాష్ట్రాల ఎన్నికలను కూడా పరిశీలిస్తే ఇది మరింత అర్థమవుతుంది. 2024 ఎన్నికల్లో రాబిన్ శర్మ తెలుగుదేశం పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేశారు. ఇక ప్రశాంత్ కిషోర్ టీం నుంచి వచ్చిన రుషిరాజ్ ఐప్యాక్ టీంకు సారథ్యం వహించి వైసీపీ వ్యూహకర్తగా నిలిచారు. రాబిన్ శర్మ షో టైమ్, రుషిరాజ్ ఐప్యాక్ టీంలతో తాముచేయాల్సిందంతా చేశారు.అభ్యర్థులఎంపిక నుంచి సోషల్ మీడియాలో ప్రత్యర్థిపార్టీలపై విమర్శలు, సొంత పార్టీ మ్యానిఫేస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి పనులు చేశారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో రాబిన్ శర్మ ఏక్ నాథ్ షిండే కోసం, నరేష్ అరోరా అజిత్ పవార్ కోసం పనిచేశారు. రెండుపార్టీలను విజయం వైపు నడిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ తరుపున సునీల్ కనుగోలు పనిచేశారు. కానీ ఫలితం కనిపించ లేదు. తెలంగాణ, కర్ణాటక ఎన్నికల్లో సక్సెస్ అయిన సునీల్ కనుగోలు మహారాష్ట్ర ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీకి అధికారాన్ని సాధించిపెట్టలేకపోయారు. అంతెందుకు ఎంతమందినో ముఖ్యమంత్రులను చేసి, దేశంలోనే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిషోర్ మొన్నటి ఉప ఎన్నికల్లో బీహార్ లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపి గెలిపించుకోలేకపోయారు.నరేష్ అరోరా టీం గత ఎన్నికల్లో నెల్లూరు వైసీపీఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి పనిచేసినా అనుకూల ఫలితం రాలేదు. అంటే ఒక విషయం మాత్రం అర్థమవుతుంది. కేవలం వ్యూహకర్తలతోనే గెలవాలనుకుంటే కుదరదని కూడా ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. అలాగే వ్యూహకర్త లేకుండా ఎన్నికలకు వెళ్లడం కూడా కష్టమే.గతంలో ఎవరూ ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకో లేదు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండుసార్లు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చినప్పుడు ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకోలేదు. అలాగే చంద్రబాబు నోటి నుంచి కూడా 2009 ఎన్నికల వరకూ ఎన్నికల వ్యూహకర్త అనే మాట వినిపించేది కాదు. కానీ వైఎస్ జగన్ వైసీపీ పెట్టిన తర్వాత, లోకేష్ టీడీపీలో క్రియాశీలం అయిన తర్వాత మాత్రమే స్ట్రాటజిస్ట్ ల ప్రభావం పెరిగిపోయింది. వారి మాటకు విలువ ఎక్కువయింది. టిక్కెట్ల దగ్గర నుంచి అన్ని వారు చెప్పినట్లే నడుచుకుంటున్నారు. కానీ వ్యూహకర్తల వల్ల కూడా ఎక్కువ సార్లు గెలిచింది లేదు. మొత్తం మీద ఏపీలో వ్యూహకర్తల కల్చర్ మొదలయిన నాటి నుంచి వారి చేతుల్లోకే పార్టీ అధినేతలు వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. మరో వైపు బిహార్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన 'ఎన్నికల వ్యూహకర్త' ప్రశాంత్ కిషోర్ కు చెందిన పార్టీ 'జన్ సురాజ్' అన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. నాలుగు స్థానాల్లో పోటీ చేస్తే, మూడింటిలో డిపాజిట్లు కోల్పోయింది. ఈ ఓటమిపై ప్రశాంత్ కిషోర్ స్పందించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్దిసేపటికి పాట్నాలో విలేకరులతో మాట్లాడిన ప్రశాంత్ కిశోర్ .. తమ ఖపార్టీ పోటీ చేసిన నాలుగు స్థానాల్లో పోలైన మొత్తం ఓట్లలో 10 శాతం ఓట్లను గెలుచుకున్నామని తెలిపారు. అయితే వీటిలో మూడు స్థానాల్లో రాష్ట్రీయ జనతాదళ్ ఓటమి చెందడంలో తమ పార్టీ పాత్ర ఉందన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. "ఆర్జేడీ 30 ఏళ్ల పార్టీ. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి కుమారుడు మూడో స్థానంలో నిలిచాడు. అందుకు జన్ సూరజ్ ను తప్పుపట్టవచ్చా? బెలాగంజ్ లో ముస్లిం ఓట్లన్నీ జనతాదళ్ యునైటెడ్ అభ్యర్థికే పడ్డాయి. ఇమామ్ గంజ్ లో జన్ సురాజ్ ఎన్డీయే ఓట్లను చీల్చింది. లేదంటే కేంద్ర మంత్రి జితన్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా విజయావకాశాలు ఎక్కువగా ఉండేవి" అని ప్రశాంత్ కిశోర్ వివరించాడు. రిజర్వ్ స్థానం అయిన ఇమామ్ గంజ్ లో జితన్ మాంఝీ కోడలు దీప ఆర్జేడీ అభ్యర్థిని 6 వేల కంటే తక్కువ ఓట్ల తేడాతో ఓడించారు. జన్ సురజ్ అభ్యర్థి జితేంద్ర పాశ్వాన్ 37 వేల పైచిలుకు ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు.నాలుగు సీట్లలో మూడింటిలో జన్ సురాజ్ అభ్యర్థులు మొత్తం ఓట్లలో ఆరో వంతు కంటే తక్కువ ఓట్లు సాధించి డిపాజిట్లు కోల్పోయారు. ఈ విషయంపై ప్రశాంత్ కిశోర్ స్పందిస్తూ.. "అది ఆందోళన కలిగించే విషయం కాదు. ఇంతకాలం బీహార్ ను పరిపాలించినప్పటికీ, రాష్ట్ర వెనుకబాటుతనాన్ని అంతం చేయడంలో ఎన్డీయే విఫలం కావడం ఆందోళన కలిగించే విషయం" అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ ఒంటరిగా పోటీ చేస్తుందని, మొత్తం 243 స్థానాల్లో పోటీ చేస్తుందని చెప్పారు.

నేరేడు పండు ప్రయోజనాల్లో మెండు..

తెలిస్తే వదిలిపెట్టరు!

మధుమేహులకు మేలు చేసే పండు ఇది

ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ లభ్యం

జీర్ణప్రక్రియ, గుండె పనితీరును పెంచుతుంది

వర్షాకాలంలో విరివిగా, చౌకగా లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. దీన్నే జామూన్ అని కూడా అంటారు. నల్లగా, నిగనిగలాడుతూ కనిపించే ఇవి రుచిలో అద్భుతంగా ఉంటాయి. రుచిలోనే కాదు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఏటా కనీసం ఓ రెండు నేరేడు పండ్లు అయినా తినాలని, దీనివల్ల కాలేయ శుద్ధి జరుగుతుందని పెద్దలు కూడా చెబుతుంటారు. అసలు నేరేడు పండ్లలో ప్రయోజనాలు గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండలేరు. ఈ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కనుక మధుమేహులతోపాటు అందరూ హ్యాపీగా తినేయవచ్చు. ఇవి మధురంగానే ఉన్నప్పటికీ రక్తంలోకి చక్కెరలు వెంటనే విడుదల కావు. నిదానంగా విడుదల అవ్వడం వల్ల బ్లడ్ షుగర్ పెరగదు.

జామూన్ లో ఉండే జాంబోలిన్, ఎల్లాజిక్ యాసిడ్ ఇన్సులిన్ సెన్సిటివీని పెంచి బ్లడ్ షుగర్ ను నియంత్రిస్తాయి. టైప్ 1తోపాటు, టైప్2 డయాబెటిస్ కంట్రోల్ చేయడానికి ఇది మంచి పండు. జామూన్ లో యాంటీ ఆక్సిడెంట్లు అయిన యాంథోసియానిన్స్ ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో ఇది సాయపడుతుంది. ఆక్సిడేటెవ్ స్ట్రెస్, ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

జామూన్ పాంక్రియాస్ ను స్టిమ్యులేట్ చేసి మరింత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. బ్లడ్ షుగర్ నియంత్రణకు ఇన్సులిన్ కీలకంగా పనిచేస్తుంది.

జామూన్ లోని బయో యాక్టివ్ కాంపౌండ్లు.. మధుమేహం కారణంగా తలెత్తే డయాబెటిక్ నెఫ్రోపతీ, డయాబెటిక్ రెటీనోపతి, న్యూరోపతి సమస్యల నియంత్రణకు సాయపడతాయి.

నేరేడు పండ్లలో జీర్ణప్రక్రియ సామర్థ్యాలను పెంచే గుణాలు ఉన్నాయి. కనుక జీర్ణ సంబంధ సమస్యలు ఉన్న వారు దీన్ని తినాలి.

వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలోనూ జామూన్ సాయపడుతుంది.

ఎందుకుంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సీ కూడా లభిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

జామూన్ లో కేలరీలు చాలా తక్కువ. కనుక బరువు పెరగరు. పైగా బరువు తగ్గించుకోవాలని అనుకునేవారికి ఇదొక ఆప్షన్.

యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ ఉండడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గించి, గుండెకు మేలు చేస్తుంది.

గుండెపోటుకు ముఖ్య కారణం ఇదేనట..! తాజా అధ్యయనంలో వెల్లడి

ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం రీసెర్చ్

930 మంది హృద్రోగ బాధితులను పరిశీలించి రిపోర్ట్

అందులో 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడి

గుండెపోటు మరణాలతో పాటు హృద్రోగ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం చేసిన పరిశోధనలో గుండెపోటుకు ప్రధాన కారణం ఒత్తిడేనని తేలింది. తాజాగా జరిగిన ఈ పరిశోధనా ఫలితాలను ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రచురించింది. హృద్రోగ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులపై జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం అధ్యయనం చేసింది. తీవ్రమైన, స్వల్ప గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 903 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని నెల రోజుల పాటు శాస్త్రీయ పద్ధతిలో వైద్యులు పరిశీలించారు. రోగులలో మొత్తం 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు తేలిందని చెప్పారు. వారిలో కొంతమంది అధిక ఒత్తిడితో మరికొందరు స్వల్ప స్థాయి ఒత్తిడితో బాధపడుతున్నారని తేల్చారు. మరీ ముఖ్యంగా ఒత్తిడితో బాధపడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉందని వివరించారు.

మారుతున్న జీవనశైలి వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా చాలామంది ఒత్తిడితో బాధపడుతున్నారని, ఈ ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ మోహిత్ గుప్తా వెల్లడించారు. గుండె పనితీరుపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో ఎక్కువ మంది అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫారెక్షన్ (తీవ్రమైన గుండెపోటు)కు గురైనట్లు చెప్పారు. ఇందులో 53 శాతం సివియర్ హార్ట్ ఎటాక్‌కు గురికాగా, 38 శాతం ఓ మోస్తరు గుండెపోటుకు గురైనట్లు పేర్కొంది. ఒత్తిడికి తద్వారా హృద్రోగ సమస్యలు పెరగడానికి ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, బీపీ, ఇన్సులిన్ తగ్గడం తదితర కారణమని ప్రొఫెసర్ డాక్టర్ మోహిత్ గుప్తా వివరించారు.

ఈ సంకేతాలు ఉంటే.. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టే

ఉదయం నిద్ర లేవగానే ఉల్లాసంగా అనిపించాలి

భారంగా, బద్ధకంగా, అలసటగా ఉండకూడదు

కురులు, కంటి సమస్యలు కనిపించకూడదు

నెలవారీ రుతుక్రమం సరైన సమయానికి రావాలి

నిజంగా మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? ఎవరికి వారే దీన్ని తెలుసుకోవచ్చు. మనం ఎంత ఆరోగ్యవంతులమో మన శరీరమే చెబుతుంటుంది. ఆ సంకేతాలను పట్టుకుంటే చాలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సంకేతాల ఆధారంగా అవసరమైతే జీవనశైలి, ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు. చక్కని ఆరోగ్యానికి మంచి నిద్ర ఎంతో అవసరం. మంచి నిద్ర అంటే.. ఉదయం లేచిన తర్వాత నీరసంగా, అలసటగా, బద్ధకంగా, అశక్తంగా అనిపించకూడదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఉల్లాసంగా, ఎంతో హాయిగా ఉండాలి. అలా అనిపిస్తే నిద్ర సైకిల్ మెరుగ్గా ఉన్నట్టు అర్థం. తగినంత సమయం నిద్ర పోతున్నారని అర్థం. ఉదయం లేచిన తర్వాత ఉల్లాసంగా లేకపోతే, తగినంత సమయం నిద్ర పోతున్నదీ, లేనిదీ గమనించుకోవాలి. తగినంత సమయం నిద్రించినా కానీ, అసలటగా, మగతగా అనిపిస్తుంటే శారీరక శ్రమ, పోషకాహారం లోపించినట్టు అర్థం చేసుకోవచ్చు.

శిరోజాల సమస్యలు నేటి తరంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవి జన్యు సంబంధితం అని అనుకుంటుంటారు. కాలుష్యం అని భావిస్తుంటారు. పోషకాహారం లోపించినా, ఒత్తిడి ఎక్కువైనా శిరోజాలు రాలిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. మీ శిరోజాలు ఆరోగ్యంగా ఉండి, జుట్టు రాలే సమస్య లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టే. శరీరం నుంచి వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు పోతాయి. మూత్రం రంగు స్పష్టంగా ఉంటే శరీరంలో నీటి పరిమాణం తగినంత ఉన్నట్టుగా అర్థం చేసుకోవాలి. డీటాక్సిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందని అర్థం. మూత్రం లేత పసుపు లేదా పారదర్శక రంగు కాకుండా మరీ ముదురు పసుపు, ఇతర రంగుల్లో వస్తుంటే అనారోగ్య సమస్యలకు సూచికగా భావించొచ్చు.

రోజువారీ మల విసర్జన సాఫీగా సాగిపోవాలి. ఈ కార్యక్రమం కోసం కష్టపడకూడదు. దానంతట అదే సంకేతం వచ్చి, విసర్జనకు వెళ్లేట్టు ఉండాలి. ఏరోజుకారోజు పెద్ద పేగు నుంచి మలం మలాశయంలోకి వచ్చి విసర్జితం అవుతుంటే.. జీర్ణ వ్యవస్థ క్రియలు సాఫీగా సాగిపోతాయి. లేదంటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ తదితర సమస్యలు వేధిస్తాయి.

రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకుంటూ.. వ్యాయామం కూడా చేసుకుంటూ ఉంటే, ఆ సమయంలో నొప్పులు, ఇతర ఇబ్బందులు లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టు భావించొచ్చు. నోటి ఆరోగ్యం కూడా మొత్తం ఆరోగ్యంలో భాగం. నోటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండకూడదు. రోజులో రెండు సార్లు బ్రష్ చేసి, గార్గిలింగ్ చేసే వారికి ఈ సమస్యలు రావు. మహిళల్లో రుతుసరి (రుతు చక్రం) నెలవారీ క్రమం తప్పకుండా ఒకే సమయానికి వస్తుంటే వారు ఆరోగ్యంగా ఉన్నట్టుగానే భావించొచ్చు. రోజువారీ ప్రాణాయామం లేదా యోగా లేదా వాకింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేసే క్రమం తప్పని అలవాటు ఉన్నవారు కూడా ఆరోగ్యంవంతులుగానే భావించొచ్చు. కళ్లు పొడిబారిపోవడం, కళ్లు ఎర్రబడడం, లేదా కంటి దురదలు వంటి సమస్యలు లేకపోతే కంటి ఆరోగ్యం సరిగ్గానే ఉన్నట్టు భావించాలి.

ఒక వయసు అంటే 40 ఏళ్లు దాటిన వారిలో మోకాలు, ఇతర కీళ్ల సమస్యలు కనిపించొచ్చు. కానీ, సమతులాహారం తీసుకుంటే, శారీరక, కండరాలు బలోపేతం అయ్యే వ్యాయామాలు చేస్తే ఇవి ఉండవు.

సోఫీ చౌదరి అబ్బురపరిచింది: నిజమైన 'సీజన్ డైమండ్'!

శోభితతో కలిసి నటించేదప్పుడే: నాగ చైతన్య

గత కొన్నిరోజులుగా అక్కినేని ఫ్యామిలీకి అసలేం బాలేదు. అక్కినేని హీరోలైన నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫ్లాపులుగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు అక్కినేని ఫ్యాన్స్ ఆశలన్నీ నాగ చైతన్య నటించిన తండేల్ పైనే ఉన్నాయి. ఫిబ్రవరి 7న రిలీజ్ కానున్న తండేల్ సినిమా కచ్చితంగా తమ ఆశలన్నింటినీ తీరుస్తుందని అభిప్రాయపడుతున్నారు.

దీనికి శోభిత సెంటిమెంట్ ను కూడా వారు జోడిస్తున్నారు. అక్కినేని ఇంటికి శోభిత కోడలుగా వచ్చాక రిలీజవుతున్న సినిమా కావడంతో తండేల్ కు లేడీ లక్ కూడా కలిసొస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇదిలా ఉంటే చైతన్య ప్రస్తుతం తండేల్ సినిమా ప్రమోషన్స్ లో చాలా యాక్టివ్ గా పాల్గొంటూ అడిగిన వారందరికీ ఇంటర్వ్యూలిస్తున్నాడు.

రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో చైతూ తన భార్య శోభిత గురించి మాట్లాడాడు. శోభితతో ప్రతీ ఒక్క విషయాన్ని ఎంతో ఇష్టంగా పంచుకుంటానని, ఏదైనా తను ఓకే చెప్పాకే నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు చైతూ. వీరిద్దరికీ పెళ్లైంది గత డిసెంబర్ లోనే అయినప్పటికీ గత కొన్నాళ్ల నుంచి వారిద్దరూ ప్రేమించుకుంటున్నారు. ఇద్దరిదీ ఒకే రాష్ట్రం కావడం వల్ల ముందుగా కనెక్ట్ అయ్యామని, తర్వాత శోభితకు కూడా సినిమాలంటే పిచ్చి ఉండటం వల్ల ఇద్దరి అభిరుచులూ కలిశాయని, అలా వారిద్దరి మధ్య చాలా సారూప్యతలు ఉన్నాయని దాని వల్లే వారి రిలేషన్‌షిప్ ముందుకెళ్లిందని చైతన్య తెలిపాడు. ఇక తన భార్య శోభితతో కలిసి ఎప్పుడు నటిస్తారనే ప్రశ్న కూడా ఈ సందర్భంగా చైతూకి ఎదురైంది.

దానికి నాగచైతన్య సమాధానమిస్తూ, తను కూడా ఎప్పుడెప్పుడు ఆ ఛాన్స్ వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, కాకపోతే తామిద్దరూ కలిసి నటించే సినిమా స్క్రిప్ట్ చాలా స్పెషల్ గా ఉండాలని అప్పుడే ఇద్దరూ కలిసి సినిమా చేస్తామని నాగచైతన్య తెలిపాడు. చైతూ ఆ మాట చెప్పాక ఎప్పుడెప్పుడు ఈ కాంబోలో సినిమా వస్తుందా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

హీరోయిన్ చెల్లి.. మళ్ళీ హీటెక్కించిందిగా...

నిహారిక కొణిదెల జా-డ్రాపింగ్ గౌన్ మనకు కావాలి!

బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా, ఆ తర్వాత గ్లామర్ ఇండస్ట్రీలో తనదైన స్టైల్ కొనసాగిస్తోంది.

సినిమాల్లో అనుకున్నంతగా అవకాశాలు రాకపోయినా, ఐషా సోషల్ మీడియాలో మాత్రం తన బోల్డ్ ఫోటోలతో రెగ్యులర్‌గా ట్రెండ్ అవుతోంది. ఈ మధ్యకాలంలో వెబ్ సిరీస్‌లు, మ్యూజిక్ వీడియోల్లో నటిస్తూ తన అందచందాలతో యూత్‌ను ఆకట్టుకుంటోంది. బాలీవుడ్‌లో పెద్దగా సినిమాలు లేకపోయినా, ఐషా ఫిట్‌నెస్ మోడల్‌గా, బ్రాండ్స్ ప్రమోషన్‌లలో బిజీగా ఉంది. ఆమె గ్లామరస్ లుక్స్‌తో ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫాలోవర్లను ఇంప్రెస్ చేస్తోంది. తాజాగా ఐషా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన బికినీ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పర్పుల్ కలర్ డ్రెస్‌లో, ట్రాప్ డిజైన్ బికినీలో పూలు పెట్టుకొని స్విమ్మింగ్ పూల్ పక్కన కూల్ మూడ్‌లో ఫోజులిస్తూ కనిపించింది. లైట్ మేకప్, నేచురల్ హెయిర్‌స్టైల్‌తో మరింత అందంగా మెరిసిపోతూ ఫ్యాన్స్‌కి విజువల్ ట్రీట్ ఇచ్చింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు ఆమె గ్లామర్ లుక్స్‌కి ఫిదా అయిపోయారు. ఐషా తన ఫోటోలకి ఓ క్యాప్షన్ కూడా పెట్టింది. "ఈ ప్రదేశం నా పేరును మెల్లగా పలకడం కాదు.. నా పేరుని బిగ్గరగా అరిచింది! బాలి.. ఎట్టకేలకు వచ్చేశా." అని కొంటెగా వివరణ ఇచ్చింది. సినిమాల్లో మరిన్ని అవకాశాలు రావాలని ఎదురుచూస్తున్న ఐషా, తన గ్లామరస్ ఫోటోషూట్స్‌తో క్యాస్టింగ్ డైరెక్టర్ల దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. మరి ఈ గ్లామర్ టచ్‌తో ఐషా త్వరలో బిగ్ ఆఫర్స్ దక్కించుకుంటుందో లేదో చూడాలి.